ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

బులెటిన్ నెం. XXXV/23/2024

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

తేది: 20.03.2024 (బుధవారం) నుండి 24.03.2024 (ఆదివారం) వరకు

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. వార్త పత్రికల సమాచారం ప్రకారం సంగారెడ్డి, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల మరియు నిజామాబాద్ జిల్లాలలో అక్కడక్కడ వడగళ్ళ వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 33 నుండి 38 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ (ఈరోజు మధ్యాహ్నం 1300 గంటల ఆధారంగా):**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు మూడు రోజులలో (ఈరోజు 19.03.2024 మధ్యాహ్నం 1300 గంటల నుండి 20.03.2024 ఉదయం 0830 గంటల వరకు మరియు 21.03.2024 ఉదయం 0830 గంటల నుండి 22.03.2024 ఉదయం 0830 గంటల వరకు) రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు మరియు 20.03.2024 ఉదయం 0830 గంటల నుండి 21.03.2024 ఉదయం 0830 గంటల వరకు కొన్ని చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి తరువాత రెండు రోజులు (22.03.2024 ఉదయం 0830 నుండి 24.03.2024 ఉదయం 0830 వరకు) వాతావరణం పొడిగా ఉండవచ్చును. పగటి ఉష్ణోగ్రతలు 33 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 19 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక:**

మొదటి రోజు రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్ మరియు పెద్దపల్లి జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు మరియు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

రెండవ రోజు రాష్ట్రంలోని ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్ మరియు నిజామాబాద్ జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాబోవు రెండు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ వివిధ జిల్లాలలో భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున అధిక వర్షపు నీరు బయటికి పోవడానికి ఆరుతడి మరియు కూరగాయ పండించే పొలంలో మురుగు కాలువలను ఏర్పాటు చేసుకోవాలి.
- కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను. మార్కెట్ కు తరలించిన దాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- చీడపీడలు, తెగుళ్ళు ఉద్రుతి అధికంగా కాకుండా ఉండుటకు సరైన సమయంలో నివారణ చర్యలు చేపట్టాలి.

**వడగళ్ళ వాన మరియు అధిక వర్షాలు కురిసిన ప్రాంతపు రైతులు పాటించ వలసిన యాజమాన్య పద్ధతులు**

- నేల ద్వారా వ్యాపించే తెగుళ్ళను నివారించుటకు నేల బాగా తడిచే విధంగా 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.
- అధిక వర్షాలు కురిసిన ప్రాంతాలలో పొలంనుండి నీటిని తీసివేసిన తరువాత పంట త్వరగా కోలుకోనుటకు 2% యూరియా లేదా 1% పొటాషియం నైట్రేట్ ద్రావణంను పంటపై పిచికారి చేయాలి.
- అధిక వర్షాల వలన శాకీయ దశలో ఉన్న కూరగాయ పంటలలో నష్టం ఎకువగా సంభవించినట్లయితే తిరిగి మొక్కలను నాటుకోవాలి.
- పడిపోయిన మొక్కజొన్న పచ్చి కంకి దశలో ఉనట్లయితే కంకులను కోసి పచ్చి కంకులుగా మార్కెట్లో అమ్ముకోవాలి.
- అధిక వర్షాలు కురిసిన ప్రాంతాలలో వరి పంటలో అగ్గి తెగులు మరియు గింజమచ్చ తెగులు ఆశించే అవకాశం కలదు. కావున తెగుళ్ళ ఉధృతి గమనించినట్లయితే 1 మి.లీ. ప్రోపికోనజోల్ లేదా 0.4 గ్రా. టేబుకొనజోల్ + ట్రిఫ్లాక్సిస్ట్రోబిన్ లేదా 2.5 గ్రా. ట్రైసైక్లాజోల్ + మాంకోజేబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- మామిడి తోటలో పడిపోయిన కాయలను సేకరించి మంచిగా ఉన్న కాయలను మార్కెట్ కు తరలించాలి. పగిలి పోయిన కాయలను అలాగే తోటలో వదిలేసినట్లయితే తెగుళ్ళు ఆశించే అవకాశం ఉన్నది.
- మామిడిలో కాయమచ్చ తెగులు గమనించినట్లయితే 1 గ్రా. కార్బండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వరి

- వరిలో కాండం కుళ్ళు తెగులు గమనించడమైనది. నివారణకు 1.0 మి.లీ ప్రోపికొనజోల్ లేదా 2.0 మి.లీ హెక్సాకొనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వరి పంట దుబ్బు చేసే దశ నుండి అంకురం దశ వరకు పొలంలో 2 సెం.మీ. నీరు నిలువ ఉంచాలి. అంకురం దశ నుండి పూత దశ వరకు నీటి లభ్యతని బట్టి పొలంలో 2 సెం.మీ. లేదా 5 సెం. మీ. నీరు నిలువ ఉంచాలి. నీటి లభ్యత బాగా తక్కువ ఉన్న ప్రాంతాలలో ఆరుతడి పద్ధతిలో నీటి తడులు ఇవ్వాలి.
- సల్ఫైడ్ దుష్ప్రభావం గమనించిన వరి పంటలో మొక్క వేర్లకు తగినంత గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసివేయాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెర్రెలు వచ్చే వరకూ ఆరబెట్టి మళ్లీ నీరివ్వాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో అగ్గి తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 0.6 గ్రా. ట్రైసైక్లాజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రొథైయోలిన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో కాండంతొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు పిలకలు లేదా దుబ్బు చేసే దశలో కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఎకరాకి 10 కిలోల చొప్పున వేసిన రైతులు పొట్ట దశలో 0.3 మి. లీ. క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. టెట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు (అధిక ఉష్ణోగ్రతలు మరియు భూమిలో ఎక్కువ తేమ) మొక్కజొన్నలో పాము పొడ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - తెగులు ఆశించిన క్రింది భాగంలోని (1లేదా 2) ఆకులను తీసివేయాలి
  - 1మి.లీ. ప్రోపికనజోల్ లేదా 2మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 2మి.లీ. వాలిడామైసిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పెసర మరియు మినుము

- పూత దశలో ఉన్న పెసర మరియు మినుము పంటలకు (35-45 రోజుల) తేలికపాటి నీటి తడి ఇవ్వాలి.
- నీటి లభ్యత ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో కాయ మరియు గింజ అభివృద్ధి దశలో ఒక నీటి తడి ఇచ్చినట్లయితే దిగుబడులు పెరుగుతాయి.
- ప్రస్తుతం పెరుగుతున్న ఉష్ణోగ్రతల వలన పెసర మరియు మినుము పంటలో రసం పీల్చే పురుగుల ఉద్ధృతి పెరిగి పల్లాకు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - ముందు జాగ్రత్త చర్యగా ఎకరానికి 10 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి.
  - ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 1.5గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వేరుశనగ

- యాసంగిలో ఆలస్యంగా సాగు చేసిన వేరుశనగ గింజ అభివృద్ధి దశలో ఉంది. ఈ దశలో నీటి ఎద్దడికి గురి కాకుండా చూసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వేరుశనగలో కాండం కుళ్ళు తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు 2 మి.లీ. హెక్సాకోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

నువ్వులు

- 40 నుండి 50 రోజుల దశలో ఉన్న నువ్వుల పంట పూత మరియు కాయ ఏర్పడుతుంది కాబట్టి పంటను నీటి ఎద్దడికి గురి కాకుండా చూసుకోవాలి .
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు శాకీయ దశలో ఉన్న నువ్వుల పంటలో రసంపీల్చే పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.0 గ్రా. ఎసిఫేట్ లేదా లేదా 0.3 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

మిరప

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులు మిరపలో తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5గ్రా. అసిఫేట్ లేదా 2మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.3గ్రా. థయామిథాక్సం లేదా 1.0గ్రా. డైఫెన్ థయోరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే వైరస్ తెగుళ్ళు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు.
- మిరపలో కాయకుళ్ళు మరియు కొమ్మ ఎండు తెగులు గమనించడమైనది. నివారణకు 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

బెండ

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులు బెండలో తెల్ల దోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి లేనియెడల పల్లాకు తెగులు వ్యాప్తి చెందును.

టమాట

- టమాటలో సూది పురుగు గమనించడమైనది. నివారణకు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తీగజాతి కూరగాయలు

- వేసవిలో తీగజాతి కూరగాయ పంటలలో రసంపీల్చే పురుగుల ఉధృతిని తగ్గించుకోవడానికి పసుపు, నీలం, తెలుపు రంగు జిగురు అట్టలను పొలంలో ఎకరానికి 20-30 వరకు పెట్టాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు తీగాజాతి కూరగాయ పంటలలో బంక తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 2.5గ్రా. రిడోమిల్ లేదా 1మి.లీ. అజాక్సిస్ట్రోబిన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

బొప్పాయి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు బొప్పాయి పంటలలో రింగ్ స్పాట్ వైరస్ తెగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు, 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2 మి.లీ. ఫిప్రోనిల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## జామ

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు జామలో తెల్లసుడి దోమ ఆశించుటకు అనుకూలం. నివారణకు,
  - జిగురు పూసిన పసుపు రంగు అట్టలను తెల్ల దోమ ఆశించిన చెట్ల దగ్గర ఉంచాలి.
  - ఉధృతి తక్కువగా ఉన్న మొక్కల కొమ్మలను కత్తిరించి 5మి.లీ. వేపనూనెను లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- జామలో ఎండు తెగులు ఆశించిన మొక్కలు పైనుండి క్రిందకి ఎండిపోతాయి. నివారణకు, 2.5 గ్రా. కార్బండజిమ్ లేదా మ్యాంకోజేబ్ లేదా 3గ్రా. కాపర్ ఆక్సి క్లోరైడ్ మందును పది రోజుల వ్యవధిలో మూడు సార్లు మొక్కల మొదళ్ళ చుట్టూ పోయాలి.

## చెరకు

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు చెరకులో పీక పురుగు / కాండం తొలుచు పురుగు ఆశించుటకు అనుకూలం. నివారణకు 1.6మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2.5మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75మి.లీ. క్లోరాంట్రినిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## బత్తాయి మరియు నిమ్మ

- బత్తాయిలో మంగునల్లి గమనించడమైనది. నివారణకు, 3గ్రా. నీటిలో కరిగే గంధకము లేదా 3మి.లీ. డైకోఫాల్ లేదా 1మి.లీ. ప్రాపర్ జైట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నిమ్మలో పల్లాకు తెగులు గమనించడమైనది. న్వారణకు 5గ్రా. జింక్ సల్ఫేట్ + 2గ్రా. మాంగనీస్ సల్ఫేట్ + 2గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ + 2గ్రా. ఫెర్రాస్ సల్ఫేట్ + 1గ్రా. బోరాక్స్ + 6గ్రా. క్యాల్షియం లేదా సున్నం + 10గ్రా. యూరియా మిశ్రమాన్ని లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మామిడి

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో మామిడిలో తేనెమంచు పురుగులు మరియు తామర పురుగులు ఆశించుటకు అనుకూలం. నివారణకు పూమొగ్గ దశలో 2 మి.లీ డైమిథోయేట్ లేదా 0.3 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ లేదా 0.3 గ్రా. థయోమిథక్సిన్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. కాయలు బటాని గింజ సైజులో ఉన్నప్పుడు 1.5గ్రా. ఎసిఫేట్ లేదా 2మి.లీ. డైమిథోయెట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఆశించిన తేనెమంచు పురుగులు, తామర పురుగులు మరియు బూడిద తెగులుతో పాటు నీటి ఎద్దడి మామిడిలో కాయ రాలుటకు అనుకూలం. పురుగు నివారణతో పాటు తోటకు 1%యూరియా లేదా 1% నత్రజని మరియు పొటాషియం మిశ్రమ మందును (13-0-

45) మామిడి కాయలు నిమ్మపండు పరిమాణంలో ఉన్నప్పుడు 20 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

- మామిడిలో పిందె రాలుటను నివారించుటకు 2.5 మి.లీ. ప్లానోఫిక్స్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

PROFESSOR JAYASHANKAR TELANGANA STATE AGRICULTURAL UNIVERSITY

Agro Climate Research Centre (ACRC),
Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.

Bulletin No. XXXV/23/2024

# WEATHER BASED AGROMET ADVISORIES
# FOR TELANGANA STATE

FROM DATE: 20.03.2024(Wednesday) TO 24.03.2024 (Sunday)

Grameen Krishi Mausam Seva (GKMS Project)

INDIA METEOROLOGICAL DEPARTMENT, NEW DELHI.

## Weather details of past 3 days:

During last three days, light to moderate rains occurred at isolated places over different parts of the State. As per the media information hailstorms occurred at isolated places over Sangareddy, Kamareddy, Rajanna Siricilla and Nizamabad districts. The maximum and minimum temperatures ranged between 33°C to 38°C and 20°C to 26°C respectively.

## Weather forecast for the next 5 days (Based on today's forecast at 1300 hrs):

As per the forecast received from Meteorological Centre, Hyderabad, light to moderate rains very likely to occur at isolated places over different parts of the state on (i.e., from 1300 hrs of 19.03.2024 to 0830 hrs of 20.03.2024 and from 0830 hrs of 21.03.2024 to 0830 hrs of 22.03.2024) and at few places from 0830 hrs of 20.03.2024 to 0830 hrs of 21.03.2024. And dry weather may prevail over different parts of the state during later two days (i.e., from 0830 hrs of 22.03.2024 to 0830hrs 24.03.2024). The maximum and minimum temperatures are likely to range between 33°C to 40°C and 19°C to 26°C respectively.

## Warnings:

Day 1: Thunderstorm accompanied with lightning and gusty winds very likely to occur at isolated places over Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal, Nizamabad, Jagtial, Rajanna Siricilla, Karimnagar and Peddapalli districts of the state.

Day 2: Thunderstorm accompanied with lightning very likely to occur at isolated places over Adilabad, Kumarambheem Asifabad, Mancherial, Nirmal and Nizamabad districts of the state.

# **Weather based Agromet Advisories**

- In view of the heavy rainfall forecast at isolated places, farmers are advised provide drainage channels to drain out the excess water from the fields of ID crops and Vegetables.
- Transport the harvested produce to the safe places or cover with tarpaulins.
- Take up timely control measures against the outbreak of pest and diseases.

**Post Hailstorm and Heavy Rainfall Management Strategies.**

- Spray and also drench with Copper-Oxy-Chloride @ 3g/l to protect the crop from soil borne diseases
- Immediately after draining out excess water from the field spray 2% Urea or 1% KNO3 or 1% any other specialty fertilizers to recoup the crop from excess soil moisture stress.
- If the crop is at vegetative stage and damage is severe advised to go for replanting of vegetables.
- If maize crop is damaged at cob development stage, advised to harvest the cobs as green ears and sell it in the market.
- After receipt of heavy rains, there is a possibility of incidence of neck blast and grain discoloration in rice. Monitor the crop if incidence is noticed spray Propiconazole @ 1 ml or Tebuconazole + Trifloxystrobin @ 0.4 g or Tricyclazole + Mancozeb @ 2.5g per liter of water.
- Collect the fallen mango fruits and transport to the market or process them into a value added products. Otherwise diseases may spread due to rottening of the fallen fruits.
- If incidence of leaf spots on fruits is noticed in mango, spray Carbendazim @ 1 g per liter of water.

Rice

- Incidence of Stem Rot disease is noticed in Rice. To control spray Propiconazole @ 1 ml or Hexaconazole @ 2 ml per liter of water.

- Keep 2 cm of water in the field at maximum tillering to panicle initiation stage. Based on availability of water advised to maintain 2cm or 5 cm in the field at panicle initiation stage to flowering stage.  Under sever water stress condition follow alternate wetting and drying method of irrigation.
- Incidence of Sulphide Injury noticed in rice.  To control, drain out the water from fields, then field should be dried till it gets thin hairline cracks and irrigate the field again.
- Prevailing weather conditions are congenial for incidence of Leaf Blast disease in rice.  To control, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Stem Borer in rice.  To control, spray Chlorantriniliprole @ 0.3 ml or Tetraniliprole @ 0.5 ml per liter of water at booting stage, those who are already applied Carbofuran 3G granules @ 10 kg per acre at Tiller Initiation to Tillering stage in endemic areas.

Maize

- Prevailing weather conditions are congenial for the incidence of Sheath Blight in Maize due to high temperature coupled with excess moisture in the soil.  To control,
  - Remove the affected basal leaves( 1 or 2)
  - Spray Propiconazole @ 1 ml or Hexaconazole @ 2 ml or Validamycin @ 2 ml per liter of water.

Greengram and Blackgram

- Farmers are advised to irrigate Greengram and Blackgram at flowering stage (35-40 DAS).
- Irrigation at pod filling and pod development stage increase the crop yields if water is available.
- Prevailing dry weather conditions are congenial for the incidence of Sucking Pests in Greengram and Blackgram.  To control,
  - As a preventive measure install yellow sticky traps @ 10 per acre.
  - If incidence is more spray Fipronil @ 2 ml or Acephate @ 1.5g per liter of water to avoid the spread of the YVM.

Groundnut

- Avoid moisture stress at pod development stage in late sown rabi groundnut (Yasangi).
- Prevailing weather conditions are congenial for the incidence of Stem Rot in Groundnut.  To control, spray Hexaconazole @ 2 ml per liter of water.

Sesamum

- Avoid moisture stress at flowering and pod initiation stage (40 – 50 DAS)
- Prevailing weather conditions are congenial for the incidence of sucking pests in Sesamum.  To control, spray Acephate @ 1.0g or Imidachloprid @ 0.3 ml per liter of water.

Chilli

- Prevailing dry weather conditions are congenial for the incidence of Thrips in chillies.  To control, spray Acephate @ 1.5g or Fipronil @ 2 ml or Thiamethoxam @ 0.3g or Diafenthiuron @ 1 g per liter of water to reduce the spread of viral diseases.
- Prevailing weather conditions are congenial for the incidence of Fruit Rot, Twig Blight and Wilt in Chillies.  To control spray Copper-Oxy-Chloride @ 3 g or Mancozeb @ 2.5g or Propiconazole @ 1 ml per liter of water.

Bhendi

- Prevailing dry weather conditions are congenial for the incidence of white fly in Bhendi.  To control, spray Monocrotophos @ 1.6 ml or Acephate @ 1.5 g per liter of water otherwise they will spread the Yellow Vein Mosaic Virus.

## Tomato

- Incidence of Pin Worm is noticed in Tomato. To control, spray Novaluron @ 1.5 ml or Emamectin Benzoate @ 0.4g or Flubendiamide @ 0.25 ml or Chlorantriniliprole @ 0.3 ml per liter of water.

## Cucurbits

- To control the incidence of sucking pests in Cucurbits, install Yellow, Blue, White colour sticky traps 20-30 per acre.
- Prevailing weather conditions are congenial for the incidence of Gummy Stem Blight in Cucurbits. To control, spray Ridomil @ 2.5g or Azoxystrobin @ 1 ml per liter of water.

## Papaya

- Prevailing weather conditions are congenial for the incidence of Ring Spot Virus in Papaya. To control, spray Acephate @ 1.5 g or Fipronil @ 2ml per liter of water.

## Guava

- Prevailing weather conditions are congenial for the incidence of Spiraling whitefly in Guava. To control,
  - Keep yellow sticky traps near the affected plants.
  - Prune the affected branches during initial stages and spray Neem Oil @ 5 ml per liter of water.
- Incidence of wilt is noticed in some orchards. Affected plants start drying from top to bottom. To control, soil drench the trees with Carbendazim or Mancozeb @ 2.5 g or Copper- Oxy-Chloride @ 3 g per liter of water thrice at 10 days interval.

## **Sugarcane**

- Prevailing weather conditions are congenial for the incidence of Early Shoot Borer in sugarcane. To control, spray Monocrotophos @ 1.6ml or Chlorpyriphos @ 2.5 ml or Chlorantriniliprole @ 0.75 ml per liter of water.

## **Citrus / Sweet Orange**

- Incidence of Mangu Mite is noticed in Sweet Orange. To control, spray Wettable Sulphur @ 3 g or Dicofol @ 3 ml or Propargite @ 1ml per liter of water.
- Incidence of Micronutrient Deficiency is noticed in Citrus. To correct spray mixture of Zinc Sulphate @ 5g + Manganese Sulphate @ 2g + Magnesium Sulphate @ 2g + Ferrous Sulphate @ 2g + Borax @ 1g + Calcium/Lime @ 6g + Urea @ 10g per liter of water.

## Mango

- Prevailing weather conditions are congenial for the incidence of Hopper and Aphids in Mango. To control, spray Dimethoate @ 2 ml or Imidacloprid @ 0.3 ml or Thiomethoxim @0.3 g at flower bud initiation stage. If it at fruit initiation stage spray Acephate @ 1.5g or Dimethoate @ 2 ml per liter of water.
- Prevailing weather conditions along with incidence of Hoppers, Aphids and Powdery Mildew with moisture stress are congenial for the incidence of flower and fruit drop. To control fruit drop, spray 1% Urea or Potassium Nitrate (13-0-45) twice at 20 days interval at lemon fruit size stage.
- To control fruit drop spray Planofix @ 2.5 ml per 10 liters of water.

Principal Scientist (Agro) & Head
Agro Climate Research Centre (ACRC),
PJTSAU, Rajendranagar, Hyd-30.